తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శనివారం
25 మే 2024
సంపుటి : 01
సంచిక : 357
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# దేశాబివృద్ధికి పాటుపడే వారికే ఓటేయండి

- మేము ఎప్పుడూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం
- ఇండియా కూటమి అధికారంలోకి రావడం కల
- ఏడోదశ ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ పిలుపు

**తరంగాలు-సిమ్లా**

దేశాభివృద్ధికి పాటు పడే వారికే ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అభివృద్ధి జరగాలనుకునే వారు తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తారని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని కుట్రలు చేసిన వారు అధికారంలోకి రావడం కల.ని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'హిమాచల్‌లో -మిగతా 2 లో






## మేడిగడ్డను సందర్శించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించ నున్నారు. వచ్చేవారం ఆయన పర్యటన ఉండనుంది. ఏ రోజున సీఎం విజిట్ చేస్తారనేది రెండు రోజుల్లో తెలియనుంది. ఈ టూర్‌లో భాగంగా ఏ మేరకు డ్యామేజ్ అయ్యింది, పనులకు ఎంతకాలం పడుతుందని అనేదానిపై ఓ అంచనాకు రానున్నారు. తాజాగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ మరమ్మతులను వేగం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం సచివాలయంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, సీడబ్ల్యూసీ ఇంజనీర్లుతో ఆయన సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ పునరుద్దరణ పనులపై ఇటీవల జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ ప్రభుత్వానికి మధ్యంతర -మిగతా 2 లో



## తెలంగాణ అవతరణ వేడుకలకు ఇసి అనుమతి

- ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించి సూచనలు చేసిన సిఎస్

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించనున్నారు. -మిగతా 2 లో

## మోసపోతే గోస పడతాం



- కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి
- నకిరేకల్ ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**తరంగాలు-నల్లగొండ,**

మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. -మిగతా 2 లో



## రజనీకాంత్‌కు అబుదాబీ గోల్డెన్ వీసా

-అక్కడి హిందూ ఆలయాన్ని సందర్శించిన తలైవా

న్యూఢిల్లీ,

అబుదాబీ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక యూఏఈ గోల్డెన్ వీసా సూపర్ స్టార్ రజనీకాంత్ అందుకున్నారు. -మిగతా 2 లో



## కేరళలో బర్డ్ ఫ్లూ కలవరం

పెంపుడు పక్షులను చంపాలని నిర్ణయం

తిరువనంతపురం, :బర్డ్ ఫ్లూ కలవరం కేరళను వణికిస్తోంది. మానర్కాడ్ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాంతీయ కోళ్ల ఫారంలో బర్డ్ ఫ్లూ -మిగతా 2 లో




## నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

-6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్

-58 నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలు

న్యూఢిల్లీ,

: దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శనివారం 25 మే ఆరో దశ ఎన్నికలకు -మిగతా 2 లో



## జైలు నుంచి పోటీ చేసినా 70 సీట్లు గెలుస్తాం

- బీజేపీకి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సవాల్

**తరంగాలు-న్యూఢిల్లీ,**

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బీజేపీకి సవాల్ విసిరారు. తమ పార్టీ ఎమ్మెల్యేలందరిని జైల్లో నిర్భంధించి ఎన్నికలు జరపాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వరకూ తాను జైల్లో ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలోని మొత్తం సీట్లను గెలుచుకుంటుందని తెలిపారు. ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రజలు -మిగతా 2 లో

## కిషన్ రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్




- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్మానిస్తా
- ఆయనకూ వాజ్‌పేయ్ లాగా మంచి గుణాలు ఉన్నాయి
- ప్రధాని మోడీ ఎక్కడికెళితే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

**తరంగాలు-హైదరాబాద్,**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా కిషన్‌రెడ్డి మారారని పొగడ్తలు -మిగతా 2 లో

# దేశాభివృద్ధికి పాటుపడే వారికే ఓటేయండి

(మొదటి తరువాయి)

అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవట్లేదు. వారికెప్పుడు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస ఉంటుంది. సిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని మారుతారు.కాంగ్రెస్ మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి లబ్ది పొందాలని ప్రయత్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలకు ఇవ్వాలని చూస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో అలాగే చేయాలని ప్రయత్నించడంతో కోల్‌కతా హైకోర్టు దీదీ సర్కారుకు మొట్టికాయలు వేసింది. రిజర్వేషన్లను రద్దు చేయాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోంది. వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. రానున్న ఎన్నికల్లో



బీజేపీకి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని మోదీ ఓటర్లను కోరారు. ఆరో దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆయా పార్టీల అధినేతలు ఏడో దశ ఎన్నికలపై దృష్టి పెట్టారు. దేశ వ్యాప్తంగా జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌లో మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన ఇవాళే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం 57,11,969 మంది ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి మనీష్ గార్గ్ తెలిపారు. 2019లో 53,30,154 మంది ఉండగా 3,81,815 మంది ఓటర్లు పెరిగారని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి అన్ని సీట్లల్లో పాగా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మేడిగడ్డను సందర్శించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

(మొదటి తరువాయి)

నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా పనులు కొనసాగించాలని ఆదేశించారు. వర్షాలు వచ్చేలోగా తాత్కాలిక పనులను పూర్తి చేయాలని సూచన చేశారు. ముఖ్యంగా మేడిగడ్డ పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదే సమయంలో అటు అన్నారం, సుందిళ్ల వద్ద పనులను చేపట్టాలన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని అధికారులను కోరారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చేవారం మేడిగడ్డ బ్యారేజ్‌ని సందర్శిస్తారని చెప్పుకొచ్చారు. ఇదిలా వుండగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు సూచనలు, సలహాలు అందించేందుకు వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన కమిటీని నీరుపారుదల శాఖ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఆయా ప్రాజెక్టులను సందర్శించి సమగ్ర అధ్యయనం చేశాక కమిషన్‌కు నివేదిక ఇవ్వనుంది. ఇదిలావుండగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద మళ్లీ ప్రకంపనలు వచ్చాయి. కుంగిన ఏడో బ్లాకులోని 16వ నెంబరు గేటును ఎత్తడానికి నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నించారు.అయితే బ్యారేజీ కింద నుంచి భారీగా ధ్వనులు రావడంతో వెంటనే ఆ పనులను నిలిపివేశారు. అక్కడి సెన్సార్లు సైతం శబ్దాలను గుర్తించి అలర్ట్ చేశాయి. దీంతో బ్యారేజీ పెను ప్రమాదానికి లోనయ్యే అవకాశముందని ఆ శాఖ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార?ండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్–రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డోమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మచ్లిషహర్, భదోహి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, ఝర్‌గ్రామ్, మేదినీపూర్, పురులియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ–మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార?ండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్‌పూర్ బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహార్, వైశాలి, గోపాల్‌గంజ్ , శివన్, మహారాజ్‌గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్ (కేంద్రపాలిత ప్రాంతం) లో అనంతనాగ్–రాజౌరి ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం) లో చాందినీ చౌక్, ఈశాన్య ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీలలో జరుగనున్నాయి.

# తెలంగాణ అవతరణ వేడుకలకు ఇసి అనుమతి

(మొదటి తరువాయి)

ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల అధికారులను ఆదేశించారు. దశాబ్ది వేడుకలు కావడంతో ధూమ్‌ధామ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో తెలంగాణ ఉద్యమకారులను సిఎం రేవంత్ సన్మినించే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# మోసపోతే గోస పడతాం



(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి.

# రజనీకాంత్‌కు అబుదాబీ గోల్డెన్ వీసా

(మొదటి తరువాయి)

ఈ వీసా అందుకోవడం సంతోషంగా ఉందని రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అబుదాబీ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. అలాగే తన స్నేహితుడు లూలు గ్రూప్ సీఎండీ యూసఫ్ ఆలీకు సైతం ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వీసా అందుకున్న తర్వాత రజనీకాంత్.. అబుదాబీలోని బీఏపీఎస్ హిందూ దేవాలయానికి వెళ్లారు. దేవాలయంలోని కోలువు తీరిన స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ విశిష్టతతోపాటు నిర్మాణ శైలిని రజనీకాంత్‌కు ఆలయ పూజారులు వివరించారు. ఆ క్రమంలో రజనీ చేతికి ఆలయ పూజారి తాడు కట్టారు. అలాగే ఆయనకు పుస్తకాన్ని సైతం అందజేశారు. ఇటీవల అబుదాబిలోని హిందూ ఆలయాన్ని రజనీకాంత్ సందర్శించారు. ఆ దేశంలోని హిందూ మందిర్‌ను సందర్శించిన అనంతరం ఆలయ అధికారిక సోషల్ మీడియా ఖాతా, చీలో ఆకర్షణీయమైన చిత్రాలను, రజనీకాంత్ ఆలయాన్ని సందర్శనకు సంబంధించిన వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో రజనీకాంత్ కు ఆలయ పూజారి.. ఆలయ ప్రాముఖ్యత గురించి వివరించారు. పూజారి రజనీకాంత్ మణికట్టుకు పవిత్రమైన దారాన్ని రక్షగా కట్టారు. ఆలయం నుంచి బయటకు వచ్చే ముందు బాప్స్ ఆలయాన్ని సందర్శించినందుకు గుర్తుగా ఒక పుస్తకాన్ని అందజేశారు.

ఇలా హిందూ ఆలయాన్ని సందర్శిస్తున్న సమయంలో రజనీకాంత్ పరిసరాలను ఫోటోలను తీయడం, పలువురు వ్యక్తులతో ఫోటోగ్రాఫ్‌లకు పోజులను ఇచ్చారు.

# కిషన్ రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

(మొదటి తరువాయి)

కురింపించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను సంతోషంగా స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాలన బాగుందని కిషన్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డికి వ్యవసాయ శాఖపై ఎలాంటి అవగాహన లేదని చెప్పారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కిషన్ రెడ్డికి లేదన్నారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కిషన్ రెడ్డి అన్నారన్నారు. ప్రభుత్వ పాలన నచ్చే 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి ఒప్పుకున్నారని చెప్పారు. దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి కిషన్ రెడ్డి అని కొనియాడారు. అధికార పార్టీలు మంచి చేస్తే మెచ్చుకునే గుణం వాజ్‌పేయ్ లాగే కిషన్ రెడ్డికి వచ్చిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టలేరన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసిన బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. మోదీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం బట్టలు, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని జగ్గారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పినందుకు కిషన్ రెడ్డి మాటలు స్వాగతిస్తున్నామని.. అదే జరిగితే సన్మానిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు.బాషా మారింది. వంగి వంగి దండాలు పెడుతున్నారు మోడీ. కేటీఆర్ ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నరు. కేటీఆర్ మాట్లాడినా.. హరీష్ మాట్లాడినా రేవంత్ మీద బురద జల్లడమే. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా దందా చేశారా..? మీరు చేశారు కాబట్టి.. మేము కూడా చేస్తాం అనుకుని మాట్లాడుతున్నాడు కేటీఆర్. తెలంగాణలో హత్యా రాజకీయాలు లేవు.. ప్రభుత్వం దాన్ని ప్రోత్సహించదు. కేటీఆర్.. జూపల్లి మీద అభాండాలు వేస్తున్నారు. రాజకీయ విలువల గురించి కేటీఆర్ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు.

# కేరళలో బర్డ్ ఫ్లూ కలవరం

(మొదటి తరువాయి)

చాలా వేగంగా వ్యాప్తి చెందినట్లు జిల్లా అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు కోళ్ల ఫారాలు ఉన్న ఒక కి.మీ పరిధిలో ఉన్న పెంపుడు పక్షులను వెంటనే చంపాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని కోడి, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్ట్రీ ఉత్పత్తుల విక్రయాలను ప్రభుత్వం ప్రస్తుతం నిషేధించింది. ఫ్లూ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైరస్‌ను నిర్వీర్యం చేసేందుకు రసాయనాలు స్ప్రే చేస్తున్నారు. కోళ్ల ఫారం నుంచి 1 నుంచి 10 కి.మీ మేర పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించామని అధికారులు పేర్కొన్నారు. కొట్టాయం జిల్లాలో చికెన్, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్ట్రీ ఉత్పత్తుల అమ్మకం, దిగుమతిపై అధికారులు నిషేధం విధించారు.

# జైలు నుంచి పోటీ చేసినా 70 సీట్లు గెలుస్తాం

(మొదటి తరువాయి)

అమాయకులని బీజేపీ నేతలు భావిస్తున్నారని తెలిపారు. బీజేపీకి ఢిల్లీ ప్రజలే దీటుగా బదులిస్తారని పేర్కొన్నారు. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి జైలు పాలైనా సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించగా తాను ఒక వేళ రాజీనామా చేస్తే తర్వాత మోదీ బెంగాల్ లో మమతా బెనర్జీ, తమిళనాడులో ఎంకే స్టాలిన్, కేరళలో పినరాయి విజయన్ ఇలా విపక్ష సీఎంలను టార్గెట్ చేస్తారని సమాధానం ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లో ఉన్నా తన భార్య ఎన్నికల్లో పోటీ చేయదని స్పష్టం చేశారు. విపక్ష నేతలను అరెస్టు చేసి ఆయా ప్రభుత్వాలను కూల్చాలని మోదీ సర్కార్ భావిస్తుందని అన్నారు. తనకు పదవీ కాంక్ష లేదని.. తాను రాజీనామా చేస్తే అది ప్రజాస్వామ్యానికి చేటు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు/ వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వేసవి సెలవులు రావడంతో గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లష్కర్ బజార్ 1996-97 బ్యాచ్ కు చెందిన 30మంది పూర్వ విద్యార్థులు తమ తమ పిల్లలతో కలిసి చిన్ననాటి స్నేహితులతో ఓ ప్రైవేట్ హాల్లో ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. ఈ సందర్భంగా తమను తాము మరల వృత్తిపరంగా కుటుంబ పరంగా పరిచయాలు చేసుకుంటూనే చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నామని ఆ మధుర క్షణాలు తిరిగి రానివని ప్రతి ఒక్కరూ పాఠశాల నుండి కాలేజీ దశ వరకు చేసిన ప్రయాణంలో ఎంతోమంది మంచి స్నేహితులుగా మిగిలిపోతారని అటువంటి స్నేహ బంధాన్ని ఎవ్వరు కూడా మరవకూడదని ఈ సందర్భంగా వారు ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ కుటుంబ విషయాలను పంచుకుంటూ కాసేపు కష్టాలను మరిచి ఆటపాటలతో పాటు ఆత్మీయతను పంచుకున్నామని తెలిపారు.

# పశ్నించే గొంతుక బి.ఆర్.యస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని గెలిపించుకోవాలి.

**-హరీష్ రావు,సండ్ర వెంకట వీరయ్య**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి**
మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ నామా నాగేశ్వరావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పట్టభద్రుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు. మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలుకాని హామీలతో ప్రజలను మోసగించి , అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని , అటువంటి పార్టీని శాసన మండలిలో నిలదీయాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి దీవించాలని అన్నారు. పట్టభద్రుల ఓటర్లకు సత్తుపల్లిలోని సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఎం.ఆర్ గార్డెన్, లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని విద్యార్థి, ప్రభుత్వ, ప్రయివేటు, ఉద్యోగులు తదితర పట్టభద్రులు పెద్ద ఎత్తున హాజరై బి.ఆర్.యస్ పార్టీకి మద్దతు పలికారు. ఉద్యోగులు , నిరుద్యోగులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాకేష్ రెడ్డి ని గెలిపించడం ద్వారా మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ కళ్లు తెరిపించాలని అన్నారు.నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎటు పోయాయని అన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వని కాంగ్రెస్ను ఎన్నికల్లో తరిమికొట్టాలని అన్నారు రాకేష్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పని చేస్తారని అన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి.





**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి**

**తరంగాలు /మహబూబాబాద్**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం లోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిరసనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని అన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూవ్యాధులు ప్రబలకుండా చూసుకోవడాని ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సి సెక్షన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించి సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలని అన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుధీర్ కుమార్, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్ఈఓ తోట శ్రీనివాస్,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష





**తరంగాలు /మహబూబాబాద్**
రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సులతో పాటు, వ్యవసాయ డిప్లొమా, వెటరినరీ డిప్లొమా కోర్సు లలో ప్రవేశం కొరకు శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు నిర్వహించిన పాలీసేట్ %-% 24 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు మహబూబాబాద్ పట్టణంలో (6) పరీక్షా సెంటర్ లలో బాలురు 887, బాలికలు 722 మొత్తం 1609 మంది విద్యార్థులకు గాను బాలురు 784, బాలికలు 645 మొత్తం 1429 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పర్యవేక్షణలో సాంకేతిక విద్యాశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి. శోభారాణి , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు, ప్రత్యేక పరిశీలకులుగా ఎం. చంద్ర ప్రకాష్ ( సాంకేతిక విద్యా శాఖ ) , ఏం. శ్రీ రాములు (విద్యా శాఖ ) , యు. నర్సయ్య ( రెవిన్యూ శాఖ ) , యాకుబ్ రెడ్డి ( పోలీస్ శాఖ ) గార్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్లో బిజెపి అభ్యర్థి ప్రేమేంద్ర రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
భారతీయ జనతా పార్టీ ఖమ్మం,వరంగల్,నల్గొండ,పట్టభద్రుల అభ్యర్థి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకై గత రెండు మూడు రోజుల నుండి ప్రచారం చేయడం జరుగుతుంది.అందులో భాగంగా 53వ డివిజన్ కి ముఖ్య అతిథిగా ఖమ్మం అసెంబ్లీ ఎమ్మెల్సీ ఇన్చార్జి పెద్దోళ్ళ గంగారెడ్డి ఎమ్మెల్సీ బూత్ నెంబర్లు 324,323,317,316 కి సంబంధించిన దాదాపు 1500 మంది ఓటర్లను మొదటి రౌండు కలిసిన ఎకనాలజీమెంటు వారి చేతికి ఆయా బూత్ ఇన్చార్జిలు అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి పట్టభద్రులు అందరు కూడా భారతీయ జనతా పార్టీకి మొదటి ఓటు వేసి గెలిపించాలని, కోరారు, పెద్దోళ్ల గంగిరెడ్డి కి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య కి ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ కి బిజెపి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వరావు కి రిటైర్డ్ సీఐ 317 బూతు ఇంచార్జి కు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ,వెంకటనారాయణ యాదవ్ శ్రీలత, జిల్లెళ్ళ నాగరాజు,తొడుపునూరి రవీందర్ సన్మానం చేసి అల్పాహారం అందించారు,ఈ కార్యక్రమంలో ఉపేంద్ర,ఉమేష్,అశోక్,నరేష్,సురేష్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం తాజ్ మహల్ ఎగ్జిబిషన్

**-ఖమ్మంలో మొట్టమొదటిసారిగా శ్రీ జీవన్ సాగర్ ట్రేడ్ ఫెయిర్ వారి**





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఇప్పుడు మన ఖమ్మంలో అద్భుతంగా శ్రీ జీవన్ సాగర్ ట్రేడ్ ఫెయిర్ వారి తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ఆ దూరి గోపిరెడ్డి గ్రౌండ్ బోనకల్ రోడ్డులో గొప్పగా ప్రారంభమైంది. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఉంటుంది. అత్యాధునికమైనటువంటి 30 రకాల లేటెస్ట్ అ అమ్యూజ్మెంట్ రైట్స్ తో, 150 రకాల షాపింగ్ స్టాల్స్, తాజ్ మహల్ సెట్టింగ్ ప్రజలను బాగా ఆకట్టుకుంటుంది ఇంకా జెయింట్ వీల్, డెవిల్ హౌస్, డ్రాగన్ ట్రైన్, 360 డిగ్రీస్, హార్స్ రైడ్, బిగ్ పాపడ్, పావు బజీ, శ్రీ విజయలక్ష్మి ఊటీ సిమ్లా మిర్చి బజ్జి, ఢిల్లీ మసాలా పాపడ, ఐస్ క్రీమ్స్, జువెలరీ, బ్యాంగిల్స్, డెకరేషన్ ఐటమ్స్, ఫ్యాన్సీ స్టోర్, చిన్నపిల్లల వాటర్ బోట్, గోకుల్ చాట్ బండార్, షాపింగ్ మాల్, సారీస్, ఇంకా మరెన్నో అత్యాధునికమైన ఆహ్లాదకరమైన ఆనందముతో ఈ ఎగ్జిబిషన్ ప్రజలని ఆకట్టుకుంటుంది. ఇంకా



చిన్న పిల్లలకి మరి ఎక్కువగా ఆనందాన్ని ఆహ్లాదకరన్ని ఇస్తున్నటువంటి తాజ్ మహల్ ఎగ్జిబిషన్.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్**



**తరంగాలు /మహబూబాబాద్**
నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామజిక ఉద్యమ కారుడు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్ మేధావులను విద్యావంతులను కోరారు వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు మహబూబాబాద్, డోర్నకల్ మరియు ఇల్లందు నియోజక వర్గాలలో వారి యొక్క అనుచర గణంతో కలసి విస్తృతంగ ప్రచారం చేశారు ఈ యొక్క ఎన్నికల్లో మేధావులు విద్యావంతులు గ్రాడ్యుయేట్ ల సంపూర్ణ మద్దతు తీన్మార్ మల్లన్నకు పుష్కలంగా ఉన్నాయని మరియు మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని ఏడుగురు శాసన సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లు అందరు మల్లన్న గెలువు కోసం తీవ్రంగా కష్టపడుతున్నరన్నారు ఈ ఎన్నికల్లో మల్లన్న భారీ మెజారిటీతో విజయం సాధించి శాసన మండలిలో అడుగు పెడతారన్నారు, తద్వార వారు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తారని పత్రిక విలేఖర్ల సమావేశంలో తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రముఖ బిల్డర్ బాదవత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నర్సింగ శ్రీనివాస్ యాదవ్, రూపురెడ్డి నవీన్ రెడ్డి, భూక్యా సురేందర్ నాయక్, గుగులోత్ వేణు నాయక్ , యస్.కె. భసీరుద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా సంతోష్ నాయక్, నరసింగ తిరుమల్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు

# లోక్సభ సాధారణ ఎన్నికల లెక్కింపుకు ర్యాండమైజేసషన్ పూర్తి

**-ఎలక్షన్ అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బంది ర్యాడమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆన్లైన్ ద్వారా పూర్తి పారదర్శకంగా ర్యా డమైజేషన్ చేపట్టి, పూర్తి చేశారు. కౌంటింగ్ కొరకు రిజర్వ్ తో కలిపి 148 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 173 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 156 మంది సూక్ష్మ పరిశీలకుల ను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాంప్రసాద్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం




**తరంగాలు/కేసముద్రం/**
మే 27న జరిగే నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నే రవి హైకోర్టు అడ్వకేట్ ను గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది అనంతరం కామ్రేడ్ కంచ వెంకన్న ఎం సిపిఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న కర్ణ రవి హైకోర్టు అడ్వకేట్ కు పార్టీ రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటించిందని అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో కర్నే రవి నమూనా బ్యాలెట్ లో సీరియల్ నెంబర్ 4 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టుబద్రులకు విజ్ఞప్తి చేశారు బూర్జువా దోపిడి వర్గ ఆధిపత్య కులాల పార్టీల అభ్యర్థులను ఓడించి బహుజన బిడ్డ అనునిత్యం బడుగు బలహీన వర్గాలకు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కావాలని పనిచేస్తున్న కర్నే రవి నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు ఏఐసిటియు నాయకులు వేల్పుల వెంకన్న భాస్కర్ బి శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ రిజర్వేషన్లు రాష్ట్రపతి గెజిట్ ప్రకారమే అమలు చేయాలి...

**-దొడ్డిదారిన ఎస్టీ భోగస్ సర్టిఫికెట్లు పొందుతున్న గిరిజనేతరులు ...**
**-ప్రతి దరఖాస్తుదారుడి ఎస్టి కేటగిరి ఇంటి పేరు వంశవృక్షం పై పూర్తి విచారణ జరపాలి..**
**-గోండ్వానా సంక్షేమ పరిషత్... ములుగు కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్**




**తరంగాలు/ వెంకటాపురం :**
మండల వ్యాప్తంగా ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు దొడ్డి దారిన బయటకు వస్తున్నాయని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ ఆరోపించారు. వెంకటాపురం మండలం కేంద్రంలో శుక్రవారం నాడు ఆదివాసి నాయకుల సమావేశంలో మాట్లాడుతూ. వెంకటాపురం మండలం వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు ఆదివాసీ ఆడబిడ్డను వివాహం చేసుకొని అదే ఇంటి పేరు పై కోయ కులానికి చెందిన సర్టిఫికెట్లు పొందుతున్నారని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా ఇలాంటి ఆరోపణలు ఇప్పుడిప్పుడే బయటికి వస్తున్నాయని రెవెన్యూ కార్యాలయంలో ఉన్న అధికారులు ఆయా దరఖాస్తుదారుడు ఎస్టీ కేటగిరి ఇంటి పేరు వంశ వృక్షం పూర్తిస్థాయి విచారణ జరపకుండా చేతివాటం కోసం రెవెన్యూ ఉద్యోగి తన ఆట ప్రదర్శన చూపిస్తూ విచ్చలవిడిగా ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. అసలైన కోయ సామాజిక వర్గానికి చెందినవారు చాలా తక్కువ ఉన్నప్పటికీ. ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు పొందుతూ, గిరిజనేతరులు దర్జాగా ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంత రిజర్వేషన్లు ఏజెన్సీ వనరులను అనుభవిస్తూ విలాసంగా జీవిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్ర ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం ఏజెన్సీలోకి వలస వచ్చిన వివిధ గిరిజనేతరులు సామాజిక వర్గాల కులాలు ఆదివాసీ మహిళలను లోబరుచుకొని రెండో భార్యగా ఉంచుకొని ఆదివాసుల భూములు సైతం ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి బినామీ పేర్లతో ఆస్తులను కూడగట్టుకుని అనుభవిస్తున్నారని అలాగే గడిచిన గత కాలంలో ఎస్టి బోగస్ కుల ధ్రువీకరణ వల్లే ప్రజా ప్రతినిధులుగా కొనసాగారని ఆయన అన్నారు. రాబోయ స్థానిక సంస్థల ఎన్నికల్లో, 1950 సంవత్సరం రాష్ట్రపతి గెజిట్ ప్రకారంగానే ఏజెన్సీలో రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు బోదెబోయిన సురేష్, పద్దం సుధాకర్, ఎట్టి చంద్రశేఖర్, పర్శిక అనిల్, మోడం జనార్ధన్, కారం అరుణ్, చికుడు రజినీకాంత్ , రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఆర్ పి ఏస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం, నల్లగొండ, వరంగల్, పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగం ఖమ్మం జిల్లాకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి ప్రేమందర్ రెడ్డి గెలుపుకై ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు కొండూరి రాజేష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ స్టూడెంట్ యూనియన్ మధిర మండలం అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వరయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన లింగారెడ్డి పల్లి గ్రామ యువకులు..



**తరంగాలు-వెల్దండ**
వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పోతే పల్లి గ్రామ నాయకులు తగుళ్ళ కొండల్ , సోమయ్య ల ఆధ్వర్యంలో సిరాజ్ , అల్లాజీ , జావేద్ , షరీఫ్, రమేష్ , రియజ్, అరిఫ్ , ఆంజనేయులు , అలాజీ, మల్లేష్, శేఖర్, రవి యాదవ్ తదితర కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు . వీరికి మండల నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, మాజి సర్పంచ్ శేఖర్, మాజి ఉప సర్పంచ్ నిరంజన్ , నరసింహా లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ , తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కే పట్టభద్రుల మద్దతు

**-అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్**



**తరంగాలు/కేసముద్రం/**
నిరంతరం ప్రజాక్షేత్రం లో ఉంటూ గత 10 ఏళ్ల నిరంకుశ పాలనలో సామాన్యుల సమస్యలపై పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా నిలిచిన నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను పట్టభద్రులు. నిరుద్యోగ యువతీ యువకులు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ఆదరించాలని అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ అందరికీ సమన్యాయం దక్కాలని ఉద్దేశంతో జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని అన్నారు .గతంలో నిజాన్ని నిర్భయంగా ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్న పై గత బారాస ప్రభుత్వం ఆయనను వ్యక్తిగతంగా. మానసికంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని నిరుద్యోగులు పట్టబద్రులు గమనించాలని ఆయన కోరారు .తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక నీళ్లు. నిధులు .నియామకాలు అనే మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను లీకేజీ చేస్తూ నిరుద్యోగుల కష్టాన్ని వారి కలలను విచ్చిన్నం చేసిందన్నారు. అయినా కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినా కూడా మళ్లీ పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని అన్నారు. గత పది ఏళ్లలో ప్రశ్నించే గొంతుకలను అణచివేసిన చరిత్ర గత పాలకులదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు ఉన్నత విద్యావంతులు పట్టభద్రులు సరైన నిర్ణయాన్ని ఎంచుకొని ఖమ్మం -వరంగల్- నల్గొండ పట్టభద్రుల స్థానంలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తూ ఆశీర్వదించాలని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలి

**-పాలేరు నియోజకవర్గ సమావేశం లో హరీష్ రావు కందాల**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పాలేరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన పాలేరు నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పట్టభద్రుల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ ఖమ్మం జిలా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటిసారిగా మన ఖమ్మంలో
## ఇండియన్ షాపింగ్ మాల్ ఫెస్టివల్స్






-ఎక్స్పో ఎగ్జిబిషన్ 2024
-కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని చేనేత హస్తకళ వస్తువులు
-50 వేల కంటే ఎక్కువ రకాలు

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఇండియన్ షాపింగ్ మాల్ ఫెస్టివల్ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అన్ని చేనేత హస్తకళ వస్తువులు ఒకే పైకప్పు క్రింద 50 వేల కంటే ఎక్కువ రకాలు ఇప్పుడు మనకమంలో మమత హాస్పిటల్ దగ్గర లకారం ట్యాంక్ బండ్ ఎదురుగా ప్రారంభమైంది. ఉదయం 10 గంటలనుండి రాత్రి 10 గంటల వరకు షాపింగ్ మాల్ మీ కొరకు తెరిచి ఉంచబడుతుంది. మా దగ్గర ముంబై ఫ్యాన్సీ జ్యువెలరీ, ముంబై ఫ్యాన్సీ చెప్పల్స్, రాజస్థానీ మోజీ చెప్పల్స్, తాటు మెహేంది యొక్క ప్రత్యేక కళలు, ప్రసిద్ధ మీరట్ ఖాదీ చొక్కాలు నాలుగు చొక్కాలు వెయ్యి రూపాయలు, సహారాన్ పూర్ యాంటీక్ ఉడాన్ ఫర్నిచర్, ముంబై ఫ్యాన్సీ బ్యాగ్స్, ఫార్మల్ మరియు జీన్స్ ఫంత్, రాజస్థానీ ఆచార్ ఎన్, గుజరాతి నమ్కీన్ ప, రాజస్థానీ ముఖ్యాస్, కా రాజా ఫేమస్ క్రాకరి, బనారసి ఫేమస్ సారీస్, బడోయ్ ప్రసిద్ధ కార్పెట్ %ఉ% కలిక్, ఢిల్లీ ఫేమస్ లేడీస్ స్యూట్, లేడీస్ ఖాదీ కుర్తి టాప్, రాజ్కోట్ హస్తకళ పెయింటింగ్, రోజువారి ఉపయోగించే కిచెన్ వేర్ వస్తువులు, ఇవన్నీ కూడా మా దగ్గర సరసమైన ధరలకే లభిస్తాయి. మీకు ఉచితంగా ప్రవేశం కలదు, ఉచితముగా పార్కింగ్ సౌకర్యం కూడా కలదు. ప్రజలందరూ కూడా మా షాపింగ్ మాల్ నీ దర్శించవలసిందిగా కోరుకుంటున్నాము.

# ఎమ్మార్వో ఆదేశించిన పట్టించుకోని విద్యుత్ అధికారి

-అక్రమ దారులకు అండగా నిలుస్తున్న కేసముద్రం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వారి విద్యుత్ అధికారి
-ఎడి మౌనం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో...??
-అర్పణపల్లి మన్నెకుంట ఊర చెరువు శిఖరము లో అక్రమంగా 100 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు
-డి ఈ, ఎస్ ఈ, అధికారుల ఆదేశాలను పట్టించుకోని అసిస్టెంట్ ఇంజనీరింగ్ మండల అధికారి






**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామం శివారులో ఉన్న స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం పక్కనే ఉన్న మన్నెకుంట చెరువు శిఖము ను కబ్జా చేసి అక్రమంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిర్మాణం జరిగిందని అధికారుల అండ దండలతో కబ్జా చేసి 100 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్సఫర్ ఏర్పాటు చేయడం అర్పణ పల్లి గ్రామవాసులు ఆరోపిస్తున్నారు. ఇట్టి కంకర మిల్లు గ్రామనికి చెందిన కొందరు రైతులు గంధం భారతమ్మ, సంతోష్, సతీష్, భరత్ లు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అధికారులు జాయింట్ సర్వే చేయగా ఇరిగేషన్ అధికారులు ఎఫ్ టి ఎల్ బాఫర్ జోన్ లో అక్రమంగా నిర్మాణాలు జరిగాయని అధికారులు సర్వేలో చేసి తెలిపారని గ్రామస్తులు అంటున్నారు. చెరువు శిఖం ఆక్రమణలోబోరు, విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారని వాల్టా యాక్ట్ 2002చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని నోటీస్ కేసముద్రం తహసీల్దార్ కు జారీ చేయడం జరిగిందని తహసీల్దార్ పరిశీలన అనంతరం కేసముద్రం మండలం అసిస్టెంట్ డివిజనల్ డివిజన్ ఇంజనీర్ అధికారి (ఏ డి) కి నోటీస్ జారీ చేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఎడి కంకర మిల్లు యాజమాన్యం కు 15 రోజులలో చెరువు శిఖంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం తొలగించాలని నోటీస్ జారీ చేయడం జరిగిందని కానీ ఇప్పటివరకు తొలగించ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం అటువైపు విద్యుత్ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదని కంకర మిల్లు యజమాన్యానికి వత్తాసు పలుకుతూ వారికి అండగా ఉంటూ మండల తాసిల్దార్ మరియు విద్యుత్ పై అధికారులు ఆదేశించిన చెరువును కబ్జా చేసి అక్రమంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిర్మించిన వారికోసం ఇష్టానుసారంగా విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అర్పణ పెళ్లి గ్రామ రైతులు కోరుతున్నారు.

ఎమ్మార్వో ఆదేశించిన పట్టించుకోని విద్యుత్ అధికారి

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.




**తరంగాలు -కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలోని సిటీ మెట్రో ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో 129 డివిజన్ మహిళా అధ్యక్షులు హేమలతరెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్, యాదయ్య, బాలక్రిష్ణ, మల్లేష్, మహేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఎంపీపీ



**తరంగాలు -యాచారం**

యాచారం మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు కొప్పుసుకన్య బాషా,ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ,ధాన్యం కొనుగోలు కేందం మరియు పల్లె పకృతి వనం నర్సరీ సందర్శించారు.ధాన్యం కొనుగోలు వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు తమ ధాన్యం తడవకుండా ఉండేలా చూడాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఎంపీపీ సూచించారు .ఎంపీపీ తో యాచారం వ్యవసాయశాఖ ఏఈ సందీప్ ,ఏపీఎం లింగయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**తరంగాలు - ఎల్బీనగర్ :**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప ) ట్టి న రో జు . ఈసందర్బంగా గాంధీ భవన్ లో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జమ్ములమ్మ గుడి లో మంచినీటి సదుపాయం కలిపించాలి

**- జమ్ములమ్మ భక్తబృందం.**



**తరంగాలు- వనపర్తి**

పట్టణ ప్రజల ఆరాధ్యదేవత జమ్ములమ్మ గుడిలో మంచినీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు భక్తబృందం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా భక్తబృందం మాట్లాడుతూ రాబోవు మృగశిర కార్తీ సందర్భంగా వేలసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు అని వారికి మంచినీళ్ళ సదుపాయంలేక ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి గుడిలో ఉన్న బోర్ యందు మోటారు బిగించి తాగునీళ్ళ సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి,రవీందర్ రెడ్డి, మందడి వెంకటస్వామి,పెద్దకృష్ణయ్య,రంగన్న యాదవ్, నందిమల్ల రాములు, కానాయపల్లి నాగరాజు, ఉండేకోటి చందు,ఏర్పుల శ్రీను, పెద్దమందడి శ్రీను,కురుమూర్తి పాల్గొన్నారు.

# పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఐ డి ఓ సి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుండి జూన్ 13 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు,స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలు చెయ్యాలని,విద్యార్థులకు తాగునీరు అందుబాటులో వుంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం



లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలాగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆయన ఆదేశించారు. 1612 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపెరడెంట్ ఆఫీసర్లు 06, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 06, ఇన్విజిలేటర్స్ 83 మరియు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 02 నియమించినట్లు తెలిపారు.

**జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వివరాలు**

1. జడ్పీఎస్ఎస్ ఆనందఖని ఓల్డ్ కొత్తగూడెం 2. జిహెచ్ఎస్ ఓల్డ్ కొత్తగూడెం, బూడిదగడ్డ, కొత్తగూడెం 3. ఎయిడెడ్ ఎస్సీ. హై స్కూల్, ఇల్లందు. 4. జడ్పీస్ స్కూల్, పాల్వంచ. 5. ఎస్సీహెచ్ఎస్ ప్రకాష్ వాన కాలనీ మణుగూరు. 6. ఎస్ ఎన్ ఎం జడ్ పి హై స్కూల్, కొర్రాజులగుట్ట, భద్రాచలం.

జిల్లా కేంద్రంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఏసీజీఈ ఎస్. మాధవరావు – 8919279238, సెక్షన్ క్లర్క్ – టీజేఎస్వి ప్రసాద్ –9701842606 కే. నవీన్ – 9705547915 ఈ హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించి తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్,జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వరాచారి , జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు -రాజశేఖర్**



**తరంగాలు / నర్సింహులపేట**

ఉమ్మడి వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో తీన్మార్ మల్లన్న గెలిపించాలని మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరాజు రాజశేఖర్ పట్టబధ్రులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. బిజెపి, బి ఆర్ స్ అభ్యర్థులు నాయకులు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ కు పోటీగా ఎక్కడ లేరన్నారు. ఎంపీ ఎన్నికల్లో బలరాం నాయక్ కోసం నిరంతరం పని చేశామని, ఇప్పుడు ఎమ్మెల్సీగా తీర్మానం మల్లన్న ను గెలిపించటం కోసం పనిచేసి భారీ మెజార్టీ ఇస్తామన్నారు. ఎంపీ బలరాం నాయక్ మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధర్వంలో మరిన్ని నిధులు తీసుకొని వచ్చి డోర్నకల్ నియోజకవర్గం ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. మల్లన్న కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని ఉద్యోగ క్యాలెండర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. యువతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని త్వరలోనే మూసిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించే విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికలలో విజయం సాధించి ప్రభుత్వం తరపున మరిన్ని అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టడం ఖాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, వంతడపుల గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకన్న గుగులోతు వీరన్న,అనిల్ కుమార్ యాదవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాస యాకన్న డోనికన ఉపేందర్ నాయకులు లింగన్న యాదవ్ ఉపేందర్ సురేష్ నాయక్ శీను యాదవ్ రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలపై కుట్ర కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**-పూసపల్లి కుట్ర కేసులో అక్రమంగా చేర్చిన మొగిలి వెంకట్ రెడ్డి పేరును వెంటనే తొలిగించాలి.**
**-విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్.**



**తరంగాలు/కేసముద్రం/**

గత మూడు నెలల క్రితం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నేతలపై పెట్టిన పూసపల్లి కుట్ర కేసులో భాగంగా నిన్న పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డిని పేరు చేర్చడం చాలా దుర్మార్గం అని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్ అన్నారు. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి పేరును పూసపల్లి కుట్ర కేసులో చేర్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఇది ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రగతిశీల బావజాలం కలిగిన సంఘంలో పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటని, గడిల పాలలను బద్దలు కొట్టి ప్రజల పాలనను తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూన్నదన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారనే కారణంగా ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే ఉద్దేశంతో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి పై అక్రమంగా పూసపెల్లి కుట్ర కేసు నమోదు చేయడం చాలా దుర్మార్గమని, మొగిలి వెంకట్ రెడ్డి పై పెట్టిన పూసపల్లి కుట్ర కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థులుగా, విద్యార్థి సంఘ నాయకులుగా సమాజంలో ఉన్న సబ్బండ వర్గాలను ఏకం చేసి రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నరు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపాలనే ఉద్దేశంతో ఉన్న పాలకవర్గాలు వారి బుద్ధిని మార్చుకోవాలని వారు హితవు పలికారు.

# కడసారి వీడ్కోలుకు కన్నీటి కష్టాలు



**-గల్ఫ్ బాధిత కుటుంబాల ఆవేదన**
**-పరాయి దేశంలో ఆగుతున్న వలస గుండెలు**
**-శవ పేటికలకై రోజుల తరబడి నిరీక్షణ**
**-వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో స్వగ్రామానికి మృతదేహం**

**తరంగాలు-భీమారం**

జగిత్యాల జిల్లా భీమారం మండల్ మోత్కూరావుపేట గ్రామానికి చెందిన భూమల గణేష్ తండ్రి బక్కయ్య ఇటీవలే ప్రమాదవశక్తు మెన్ వాల్లో పడి మృతి చెందాడు వారికి ముగ్గురు పిల్లలు పెద్ద కొడుకు కు 5. సంవత్సరాలు గుండెలో రంధ్రం ఉండడం వల్ల ప్రతినెల హాస్పిటల్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి కూతురు హర్షవర్ధిని చిన్న కుమారుడు వంశీ భార్య రజిత ముగ్గురు పిల్లలు కుటుంబం గడపడం చాలా భారంగా మారింది మృతదేహం శుక్రవారం మోత్కూరు పేట గ్రామానికి రావడం ఈ కార్యక్రమంలో టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి పాల్గొన్నారు. ఉన్న ఊరిలో ఉపాధి కరువై.. కుటుంబ పోషణ, కొడుకుల చదువులు, బిడ్డల పెళ్లిల కోసం చేసిన అప్పులు తీర్చేందుకు అప్పు చేసి మరీ ఎడారి దేశాల బాట పడుతున్నారు. అక్కడికి వెళ్లాక వయస్సు మీద పడుతున్నా రేపటి రోజు బాగుంటుందనే ఆశతో సగం జీవితాన్ని గల్ఫ్ లోనే గడుపు తున్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుంచి వెళ్లిన కార్మికులలో చాలా మంది వరకు భవన నిర్మాణరంగంలో, పరిశ్రమలలో కూలీలుగా పని చేస్తున్నారు. వాతావరణ ప్రభావంతో అనారో గ్యానికి గురై పట్టించుకునే వారు కరువై ప్రాణాలొదులుతున్నారు. పని కోసం వెళ్లిన మనిషి అకాల మరణం చెందిన సమయంలో కనీసం కడసారి చూపుకైనా నోచుకోవటానికి కుటుంబాలకు ఇబ్బందులు తప్ప టంలేదు. గల్ఫ్ బాధితుల మృతదేహాలను ఇంటికి చేర్చటంలో ప్రభుత్వాలు చొరవ చూపటంలేదని ఆయా కుటుంబాలు కన్నీటి పర్యంత మవుతున్నాయి.



# విత్తన మేళా కు విశేష స్పందన

**తరంగాలు-జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా జగిత్యాల మండలం పొలాసలోని ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వద్యాలయ, విత్తన పరిశోధన స్థానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విత్తన మేళా కు విశేష స్పందన లభించింది. వర్షాకాలం సీజన్ కు ముందు పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు నిర్వహించే విత్తన మేళా కు ఉమ్మడీ జిల్లా వ్యాప్తంగా భారీగా తరలి వచ్చారు. స్థానం శాస్త్రవేత్తలు రూపొందించిన వంగడాలను మే నెలలో విక్రయించారు. అయితే పరిశోధన స్థానంలో రూపొందించిన వంగడాలకు మంచి డిమాండ్ ఉండడంతో రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దాంతో విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. అనుకున్న దానికన్నా ఎక్కువ సంఖ్యలో రైతులు రావడంతో పాటు పరిశోధన స్థానంలో అధికారులు ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు అవస్థలు పడ్డాడు.



రైతులకు సరిపడా విత్తనాలు పంపిణి చేసిన పరిశోధన

# ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలను మూసివేయాలి



**తరంగాలు-సైదాబాద్**

సైదాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వం అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను మూసివేయాలని, ప్రైవేట్ పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు అమ్మకాన్ని అరికట్టాలని, ఫీజులు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ చేయాలని,సైదాబాద్ మండల ఉప విద్యాశాఖాధికారి కి .ఏ ఐ వై ఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్. షేక్ మహమూద్ మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల రేంజ్ 1 ఆఫీసర్,పాష తదితరులు పాల్గొన్నారు.

# పాతకోటి ఇస్తారమ్మ పేరుపై గ్రామంలో అభ్యంతరాలు ఉంటే కార్యదర్శి కి తెలుపగలరు

**తరంగాలు-నేరేడుచర్ల**



ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ నివాసి అయిన పాత కోటి ఇస్తారమ్మ భర్త ఏసు అనే వారిని పాతకోటి విక్టోరియా అని కూడా పిలుస్తారు. పాతకోటి ఇస్తారమ్మ అలియాస్ పాతకోటి విక్టోరియా వీరు ఒక్కరే ఈ పేరు గలవారు దిర్శించర్ల గ్రామంలో ఉన్నవారు. ఎవరికైనను ఎటువంటి అభ్యంతరం ఉన్న యెడల ఈ ప్రకటన వెలబడిన వారం రోజుల్లో దిర్శించర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలపగలరు. ఇట్లు పాతకోటి ఇస్తారమ్మ ,భర్త/ ఏసు ,,గ్రామం : దర్శించర్ల ,నేరేడుచర్ల మండలం ,జిల్లా సూర్యపేట ,సెల్ : 9347783982.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి




**తరంగాలు-వలిగొండ**

వలిగొండ మండల కేంద్రంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన జువ్వగాని యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి కింటల్ బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, సిరికొండ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూలు విడుదల

**తరంగాలు-హైదరాబాద్**

తెలంగాణలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసింది. మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ జరగనుంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమైన ప్రవేశాల కమిటీ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు.. కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందే ఎస్ఎస్‌సీ, ఇంటర్ మార్కుల మెమోలు, టీసీ, ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలని సూచించింది. మరింత సమాచారం కోసం టీజీఈఏపీసెట్ వెబ్‌సైట్‌ని సందర్శించాలని తెలిపింది. జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం. జూన్ 30 నుంచి మొదటి విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం. జులై 12న మొదటి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. జులై 19 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్. జులై 24న ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు. జులై 30 నుంచి ఇంజినీరింగ్ తుది విడత కౌన్సెలింగ్. ఆగస్టు 5న తుది విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. ఇంటర్నల్ స్లైడింగ్ ఆన్‌లైన్‌లో కన్వీనర్ ద్వారా చేపట్టాలని నిర్ణయం. ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ ప్రక్రియ. ఆగస్టు 16న ఇంటర్నల్ స్లైడింగ్ సీట్ల కేటాయింపు. ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల.

# జిల్లా లో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

**-జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్**
**-నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**
**-దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి.**
**-నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ**





**తరంగాలు-జగిత్యాల ప్రతినిధి,**
నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాట చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. దోపిడీ, దొంగతనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణ చర్యలలో కీలక పాత్ర పోషించే సి సి కెమెరాల ఏర్పాటు లో ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగలపై అవగాహన కలిగిస్తూ ప్రజలను, వ్యాపారులను భగస్వామ్యులను చేయాలని, జిల్లాలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని కెమెరాలు పని చేయు స్థితిలో ఉన్నాయి. ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను,కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తాము అని తెలిపారు. మరియు సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందించాలని సూచించారు. మార్కెట్లో బిటి3 పత్తి విత్తనాలకు ఎలాంటి పర్మిషన్ లేదు అనుమతి లేని విత్తన విక్రయాల దారులవద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. మరియు విత్తనా డీలర్లుల వద్ద నే విత్తనాలు కొనుగోలు చేయలని, తప్పనిసరిగా బిల్ అడిగి తీసుకోవాలని తెలిపారు, మరియు గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు.అమే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు, ఎవరైనా గ్రామాల్లో కి వచ్చి విత్తనాలు అమ్ముచుంటే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని వాటిని కొన వద్దని సూచించారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు/వ్యవసాయ అధికారుల కు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గారు తెలిపినారు. ఈ యొక్క నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్ , రఘు చందర్,ఉమామహేశ్వర రావు,రంగా రెడ్డి, వ్యవసాయ అధికారులు ,డీసీఆర్బీ,సీసీఎస్ , ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు, ఎస్.ఐ లు,డీసీఆర్బీ , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ మెతుకు ఆనంద్





**తరంగాలు-వికారాబాద్**
మర్పల్లి మండలం, సిరిపురం గ్రామంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రేశ్వర స్వామివార్ల దేవస్థానములో జరిగిన వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత రమేష్, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు బంటు రమేష్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి నాయకులు రమేష్, మాణిక్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థిని మృతి కి కారణం అయినా వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలి,

**-కాలేజి యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోని కాలేజీ పర్మిషన్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ సోసియేషన్ డిమాండ్ చేశారు.**
**-టీ ఎస్ ఎస్ ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.**

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**



ఈరోజు కొత్తగూడెం జిల్లా భద్రాచలం కేంద్రలో రాష్ట్ర నాయకులు సత్యం మాట్లాడుతూ నిన్న భద్రాచలం పట్టణంలో ఉన్న మారుతి నర్సింగ్ కాలేజీలో జరిగిన సంఘటన అత్యంత దారుణమని తెలిపినారు. కాలేజీ హాస్టల్ లో విద్యార్థి పగిడిపల్లి.కారుణ్య మరణం,బాత్ రూమ్ లో జారి పడి విద్యార్థి మరణించిందని యాజమాన్యం చెప్పటం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని అని అన్నారు.కానీ సి.సి.కెమెరాలో మాత్రం బిల్డింగ్ పై నుంచి పడి చనిపోయినట్లు ఉన్నదని తెలిపినారు.కాలేజీ యాజమాన్యం మాత్రం దళిత విద్యార్థిని మరణాన్ని లెక్కలేని విధంగా వ్యవహరించి,మాట్లాడటం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందని వారు అన్నారు. విద్యార్థి కారుణ్య మరణంపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థి తల్లిదండ్రులకు తగిన న్యాయం చేయాలని, కాలేజీ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని టీ ఎస్ ఎస్ ఎ ,నాయకులు కొరినారు.లేని ఎడల మృతి చెందిన విద్యార్థి కుటుంభానికి తగిన న్యాయం జరిగే వరకూ, కాలేజీ యాజమాన్యం పై చర్యలు తీసుకునే వరకు అన్ని విద్యార్థి సంఘాలను ఐక్య పరిచి దశల వారీగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని టీ ఎస్ ఎస్ ఎ నాయకులు హెచ్చరించారు.

## డీడీలు కట్టిన గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

**-డీడీలు కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం అంటే గొల్ల కురుమలను మోసం చేయడమే**
**-గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**




**తరంగాలు-తొర్రూరు**
డీడీలు కట్టిన గొల్ల కురుమల అందరికీ యూనిట్ మొత్తం నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన, విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత పంపిణీ కోసం లబ్ధిదారుల వద్ద డబ్బులు లేకున్నా గొర్రెల పంపిణీ జరుగుతుందని నమ్మకంతో అప్పులు తీసుకువచ్చి డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల పంపిణీ చేయకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనుకుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ మూడు నెలలలో చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ, కట్టిన డిడి డబ్బులు తిరిగి వాపస్ ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా డీడీలు పెండింగ్లో ఉన్న, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడమే సరిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గొల్ల కురుమలు డిడి కట్టడం కోసం అప్పులు తీసుకువచ్చి డీడీలు కడితే తిరిగి డిడి కట్టిన డబ్బులు వాపసు ఇవ్వడం గొల్ల కురుమలను మోసం చేయడమే అవుతుందని, తిరిగి ఇవ్వడం మానుకొని గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ యూనిట్ మొత్తం1,75,000 రూపాయలు లబ్ధిదారునికి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వం అవలంబించిన తీరుపై అనేకమార్లు కలెక్టరేట్ల ముట్టడి అసెంబ్లీ ముట్టడిలు చేసి కేసీఆర్ ప్రభుత్వ మెడలు వంచి ఒక విడత పంపిణీని చేయించుకున్నామని.. రెండో విడతలో డీడీలు కట్టిన ప్రతి గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ నగదు బదిలీ చేయకపోతే ప్రస్తుత ప్రభుత్వంపై కూడా ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగం నాయకులు జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యకయ్య, జిల్లా నాయకులు జమ్ముల శ్రీను, చేను రామకృష్ణ, సర్వీ నాగరాజు, మురళి, ఐలయ్య, వెంకన్న, చేరాలు, మహేందర్, సంతోష్, రాజు , వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎం ఎస్ ల పై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు.



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దనిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల కోరారు.

## బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం

**-కలెక్టర్ దాసరి హరి చందన**



**తరంగాలు-నల్లగొండ**
ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎం ఎస్ ల పై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరార

# చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్ధంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్. మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ మూవీని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్.




# 31న వస్తున్న గంగం గణేశా

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణెశిశా' . ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మూవీ సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్‌ను అందించారు. ఓవైపు కామెడీతో పాటు రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రగతి శ్రీవాస్తవ, ఎన్ సారిక ఈ చిత్రంలో కథానాయికలుగా నటిస్తుండగా.. ఇమ్మాన్యుయేల్, వెన్నెల కిషోర్, రాజ్ అర్జున్, సత్యం రాజేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం



బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.



# ఎన్టీఆర్ తో రొమాన్స్ చేయబోతున్న రష్మిక మందన

ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అటు దేవర.. ఇటు వార్ 2 చిత్రీకరణలలో పాల్గొంటూ క్షణం తీరికలేకుండా గడిపేస్తున్నారు. ఈ రెండు చిత్రాలపై భారీ అంచనాలు ఉన్నాయి. కొన్ని రోజులుగా వార్ 2 షూటింగ్ కోసం ముంబైలోనే ఉంటున్న తారక్ ఇటీవలే హైదరాబాద్ చేరుకున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన అప్డేట్స్ రానున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో తాజాగా తారక్ నెక్స్ట్ సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తుంది. అదేంటంటే.. దేవర, వార్ 2 చిత్రాల అనంతరం ఎన్టీఆర్ తన తదుపరి సినిమాను స్టార్ట్ చేయబోతున్నారట. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఆ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన వచ్చింది. దేవర షూటింగ్ ముగిసిన వెంటనే నీల్, తారక్ కాంబోలో రాబోయే ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నట్లు టాక్. ఇటీవల ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాదిలోనే స్టార్ట్ కాబోతున్నందని మైత్రి మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ పరిశీలిస్తున్నారట. ఇక ఈ సినిమా కోసం నేషనల్ క్రష్ రష్మిక మందన్నాను ఎంపిక చేయాలని భావిస్తున్నాడట. ఇందులో హీరోయిన్ పాత్రకు ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుందని.. అందుకే రష్మికను సెలక్ట్ చేయాలనుకుంటున్నారట. ప్రస్తుతం రష్మిక చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వస్తోన్న పుష్ప 2 చిత్రంలో నటిస్తుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాల్లో నటిస్తుంది. ఇవే కాకుండా అటు విజయ్ దేరవకొండ సరసన ఓ ప్రాజెక్ట్ చేస్తుంది. ఇక ఇటు తారక్ సినిమాకు సైతం రష్మిక గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఖాయమంటున్నారు. ఇక ఇదే నిజమైతే తారక్ అభిమానులకు ఇది క్రేజీ కాంబోనే. ఎన్టీఆర్ కు సరైన జోడీ రష్మిక అంటూ నెట్టింట చర్చ కూడా స్టార్ట్ చేశారు ఫ్యాన్స్



# బ్రేకప్ రూమర్స్ పై శ్రుతిహాసన్ క్లారిటీ.. ఎట్టకేలకు అసలు విషయం చెప్పిన హీరోయిన్..

ప్రస్తుతం శ్రుతి హాసన్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ఫుల్ ఫాంలో ఉంది. ఇటీవలే సలార్ సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. కానీ పర్సనల్ విషయాలతోనే నిత్యం వార్తలలో నిలుస్తుంది. కొన్ని రోజులుగా ఈ బ్యూటీ బ్రేకప్ రూమర్స్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. తన బాయ్ ఫ్రెండ్ శాంతను హజరికాతో బంధానికి ముగింపు పలికినట్లు వార్తలు వచ్చాయి. వీరిద్దరు ఒకరినొకరు ఇన్ స్టాలో అన్ ఫాలో చేసుకోవడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అలాగే కొన్ని రోజులుగా సినిమా ఈవెంట్స్, పార్టీలకు శ్రుతి ఒంటరిగానే హాజరవుతుండడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే తమ బ్రేకప్ విషయాన్ని వీరిద్దరు ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. గతంలో తమ లవ్, బ్రేకప్ గురించి మాట్లాడేందుకు శంతను నిరాకరించాడు. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చింది శ్రుతి హాసన్. మొదటిసారి బ్రేకప్ గురించి రియాక్ట్ అయ్యింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే శ్రుతిహాసన్.. తాజాగా ఇన్ స్టాలో లైవ్ సెషన్ నిర్వహించింది. ఈ క్రమంలోనే ఓ నెటిజన్ సింగిల్ లేదా కమిటెడ్ ఆ అంటూ ప్రశ్నించాడు. ఇందుకు శ్రుతి రియాక్ట్ అవుతూ ప్రస్తుతం తాను ఒంటరిగానే ఉన్నానంటూ చెప్పుకొచ్చింది. "ఇలాంటి ప్రశ్నలకు సమాధానమివ్వడం నాకు సంతోషంగా అనిపించదు. కానీ ఇప్పుడు నేను ఒంటరిగానే ఉన్నాను. మింగిల్ అయ్యేందుకు ఇష్టపడతాను. అలాగే పని చేస్తున్నాను.. నా జీవితాన్ని ఆనందిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. దీంతో శంతనుతో శ్రుతి హాసన్ విడిపోయింది అనే విషయంలో క్లారిటీ వచ్చిందంటున్నారు నెటిజన్స్. గతంలో బ్రేకప్ రూమర్స్ పై శంతను హజారికను ప్రశ్నించగా.. "నన్ను క్షమించండి. నేను దానిపై మాట్లాడేందుకు ఇష్టపడను" అని అన్నారు. కానీ వీరిద్దరు విడిపోవడం నిజమే అని.. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో స్నేహపూర్వకంగా విడిపోవాలని నిర్ణయించుకున్నారని సన్నిహితులు అంటున్నారు. అయితే వీటిపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం శ్రుతి హాసన్ సలార్ 2 చిత్రంలో నటిస్తుంది

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com